భూపాలపల్లి రూరల్ : మంజూర్‌నగర్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన కల్యాణ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దంపతులు


కాళేశ్వరం : సీతారామాలయంలో నిర్వహించిన రాములోరి కల్యాణానికి హాజరైన భక్తులకు తాళిని చూపిస్తున్న అర్చకుడు

మహదేవపూర్ : పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు


గణపురం : పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన రాములోరి కల్యాణంలో పాల్గొన్న మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

మార్మోగిన రామనామం

- వైభవంగా సీతారాముల కల్యాణం
- ఆలయాల్లో కల్యాణతంతు నిర్వహించిన అర్చకులు
- ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ఘనంగా వేడుకలు
- హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు

నమస్తే నెట్‌వర్క్ : సీతారామ చంద్రస్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో బుధవారం కన్నుల పండువగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు చేరుకొని సీతారాముల కల్యాణ వేడుకలో పాల్గొన్నారు. ఉత్సవమూర్తులకు ఆయా ఆలయాల అర్చకులు కల్యాణ తంతు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కమిటీలు అన్ని ఏర్పాటు చేశాయి. పలు ఆలయాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి ఉత్సవ మూర్తులను రథాలపై గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు బిందెలతో నీళ్లు పోసి మొక్కులు చెల్లించారు. కాళేశ్వరంలోని సీతారామాలయంలో జరిగిన కల్యాణ వేడుకకు కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ పర్యవేక్షకుడు బుర్రి శ్రీనివాస్ పట్టు వస్త్రాలు సమర్పించారు. వేద పండితుల రామాచార్యులు, పణీంద్రశర్మతో పాటు 11 మంది వేద పండితులు కల్యాణ తంతు నిర్వహించారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచే కాకుండా తెలంగాణలోని పలు జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చి కల్యాణాన్ని తిలకించారు. ఎంపీటీసీ రెవెళ్లి మమత, మాజీ సర్పంచ్ మాధవి. మాజీ ధర్మకర్తలు అడప సమ్మయ్య, శ్యామ్, ఎస్సై భవణి సేన్ పాల్గొన్నారు. కాటారం మండలం దవ్వాడ దత్తాత్రేయస్వామి ఆలయంలో జరిగిన కల్యాణ వేడుకలకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరై పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఆయన వెంట ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఆలయ కమిటీ చైర్మన్ చీర్ల శ్రావణ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు ఉన్నారు.

అలాగే భూపాలపల్లి పట్టణంలోని సుభాష్‌కాలనీ రామాలయంలో జరిగిన కల్యాణ వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దంపతులు, డీఎస్పీ సంపత్‌రావు దంపతులు, భూపాలపల్లి సింగరేణి జీఎం బళ్లారి శ్రీనివాసరావు దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మచ్చ భద్రయ్య, కౌన్సిలర్లు ముంజంపెల్లి మురళీధర్, దాట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. రే గొండ మండలంలోని పలు రామాలయాల్లో జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సతీమణి పద్మతో హాజరై తలంబ్రాలు అందజేశారు. ఆయా వేడుకల్లో ఎంపీపీ పున్నం లక్ష్మి, జడ్పీటీసీ సాయిని విజయ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, నాయకులు గుంటోజు కిష్టయ్య, మోడెం ఉమేశ్ గౌడ్, మ్యాకల భిక్షపతి, మైస భిక్షపతి, బండారి దేవేందర్, పున్నం రవి పాల్గొన్నారు. భూపాలపల్లి పట్టణంలోని మంజూర్‌నగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన కల్యాణ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సీతారాములకు ప్రత్యేక పూ జలు చేశారు. గణపురం మండల కేంద్రంలోని పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఉదయం గణపతి పూజతో వేద పండితులు గోవర్ధన దుర్వాసాచార్యులు, వేణుగోపాలాచార్యులు, శ్రీనివాసాచార్యులు కల్యాణ క్రతువు నిర్వహించగా ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి హాజరయ్యారు. బుద్దారంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు-పద్మ దంపతులు పాల్గొనారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కావటి రజితా రవీందర్, వైస్ ఎంపీపీ అశోక్, ఆలయ ధర్మకర్త జంగిలి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్‌గౌడ్, చెల్పూర్ శివాలయం చైర్మన్ రాందాసు ప్రభాకర్, మె పా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల సుభాష్, సొసైటీ డైరెక్టర్ పూ జారి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

వేశాలపల్లి రామాలయం, కారల్ మార్క్స్‌కాలనీ రామాలయం, కృష్ణకాలనీ భక్తాంజనేయస్వామి ఆలయాల్లో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, కౌన్సిలర్లు బానోత్ రజితా జుమ్ములాల్, పానుగంటి హారికా శ్రీనివాస్, ఎడ్ల మౌనికా శ్రీనివాస్, పలు ఆలయాలు కమిటీల సభ్యులు బండారి రమేశ్, దుండ్ర కుమార్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు మోతె రాజు, శ్రీనివాస్, పోలవేణి ప్రసాద్, జాగరి అజయ్‌యాదవ్, కవ్వంపెల్లి శేఖర్, అనిల్‌కుమార్, కుమారస్వామి, సంపత్, రాధాకృష్ణ, బానోత్ మహేష్, మహిళా నాయకులు ముష్కే పద్మ, ఈర్ల స్వప్న, యూత్ నాయకులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా కేంద్రంలోని రామాలయంతో పాటు మారుతి నగర్‌లోని శ్రీక్షేత్రం, గడిగడ్డ వద్ద ఉన్న హనుమాన్ దేవాలయంలో సీతారాముల కల్యాణం నిర్వహించారు. అలాగే ఇంచర్ల జీపీ పరిధి రామస్వామి గుట్ట వద్ద వేడుకలను ఘనంగా చేపట్టారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని సీతారామ చంద్రస్వామి ఆలయంలో వేద పండితులు నాగేశ్వర్‌రావు శర్మ, ముక్కామాల వెంకట నారాయణశర్మ, మణికంఠ శర్మ కల్యాణ తంతు నిర్వహించారు. మంత్రి సీతక్క ఓఎస్డీ నూతి మధుసూదన్, ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్, నిర్వాహకులు అలువాల శ్రీనివాస్, పోగుల లక్ష్మీనారాయణ, గాడిచర్ల సాంబయ్య, దీన బాంధవస్వామి, కత్తెర శ్రీనివాస్, పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘం నాయకుడు మడుగూరి నాగేశ్వర్‌రావు, కాంగ్రెస్ నాయకులు చిటమట రఘు, వావిలాల ఎల్లయ్య, గుడ్ల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మంగపేట మండలం బోరునర్సాపురం, కమలాపురం, చెరుపల్లి, తిమ్మంపేట, అకినేపల్లిమల్లారం, మల్లూరు గ్రామాల్లోని రామాలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కల్యాణం అనంతరం భక్తులకు వడపప్పు, పానకం, తీర్థప్రసాదాలు అందజేసి అన్నదానాలు చేశారు. సాయంత్రం సతీసమేతంగా సీతారాములను పల్లకీలో ఆసీనులను చేసి శోభాయాత్ర నిర్వహించారు. వెంకటాపురం(నూగూరు) మండలం అప్పాలవారి వీధి, హైస్కూల్ సెంటర్‌లోని రామాలయంలో కల్యాణ వేడుకలు వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో పలు ఆలయాల కమిటీ సభ్యులు జాగర శాంతమూర్తి, శివాజీయాదవ్, వెల్పూరి లక్ష్మీనారాయణ, ముడుంబా శ్రీను, చిడెం మోహన్ రావు, పుప్పాల ఈశ్వర్, అప్పాల శ్రీను, చిట్టెం రవి, అప్పాల దామోదర్, నర్సింగుల రాము పాల్గొన్నారు. టేకుమట్ల మండలంలో జరిగిన వేడుకల్లో జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీశ్‌గౌడ్, రామాలయ చైర్మన్ సలిగంటి సంపత్, భక్తాంజనేయ ఆలయ చైర్మన్ దాసరి రాజయ్య, రేణుకుంట్ల శ్రీధర్, కొయ్యల చిరంజీవి, ఎలబోయిన రాజేందర్, వంగ నరేశ్ పాల్గొన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో జరిగిన వేడుకలకు ఎస్సై శ్రావణ్ కుమార్ దంపతులు, గుమ్మడి శ్రీదేవి-సత్యం దంపతులు హాజరయ్యారు.

భూపాలపల్లి రూరల్ : సుభాష్‌కాలనీ రామాలయంలో జరిగిన కల్యాణ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే సత్యనారాయణ దంపతులు, సింగరేణి జీఎం శ్రీనివాసరావు దంపతులు


ములుగు రూరల్ : ములుగు శ్రీక్షేత్రంలో సీతారాముల కల్యాణ తంతు నిర్వహిస్తున్న అర్చకుడు, హాజరైన భక్తులు


కృష్ణకాలనీ : వేశాలపల్లి రామాలయంలో పూజలు చేస్తున్న 11వ వార్డు కౌన్సిలర్ బానోత్ రజితా జుమ్ములాల్ దంపతులు

ఏటూరునాగారం : శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉత్సవమూర్తులపై తలంబ్రాలు పోస్తున్న వేద పండితులు


మహదేవపూర్ : రాములోరి కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు


మంగపేట: పల్లకిలో సీతారామచంద్రులను తీసుకొస్తున్న అర్చకులు, భక్తులు

టేకుమట్ల : గర్మిళపల్లిలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న భక్తులు


వాజేడు : ధర్మవరంలో కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

తాడ్వాయి : కాటాపురంలో పెళ్లి తంతు నిర్వహిస్తున్న అర్చకులు

కన్నాయిగూడెం : కల్యాణంలో పాల్గొన్న గ్రామస్తులు

గోవిందరావుపేట : చల్వాయిలో కల్యాణ వేడుకల్లో భాగంగా తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు

మద్యం తరలిస్తున్న ఒకరిపై కేసు

చిట్యాల, ఏప్రిల్ 17 : అక్రమంగా తరలిస్తున్న రూ.12,450 విలువగల మద్యాన్ని స్వాధీనం చేసుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రవణ్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యుడు జీ సురేశ్ మండలంలోని గోపాలపూర్‌లో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన ఏరుకొండ రఘు కిరాణా షాపులో సోదాలు చేయగా మద్యం దొరికింది. దానిని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించగా, నిందితుడు రఘుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-323227

లోన్స్

★SBH లో ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్తులకు శుభవార్త, ఎటువంటి సమస్యలున్న Solve చేసి లోన్స్ ఇప్పించబడును. సంప్రదించండి సెల్ : 9493910808.
NTW-323304

WANTED

★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

తెలంగాణ ఉద్యమకారుడు సాయిలు మృతి

- నివాళులర్పించిన ఎమ్మెల్సీ సిరికొండ

గణపురం, ఏప్రిల్ 17: తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు సాయిలుగౌడ్ మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఉద్యమనేత కేసీఆర్ పిలుపు మేరకు భూపాలపల్లి నియోజకవర్గంలో ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. గణపురంలో నాటి తెలుగు దేశం, తర్వాత కాంగ్రెస్ పార్టీలు ప్రజలు ఉద్యమంలో పాల్గొనకుండా నిర్బంధానికి గురిచేస్తున్న సమయంలో సాయిలు గౌడ్ గ్రామగ్రామాన తిరుగుతూ ప్రజలను చైతన్యం చేశారు. ఈ క్రమంలో ఆయన జైలు జీవితం కూడా గడిపాడు. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ఆయన పని చేస్తూ మండలంలో పార్టీని బలోపేతం చేశారు. పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా చాలా సంవత్సరాలు కొనసాగారు. సాయిలుగౌడ్‌కు కుమారుడున్నారు. ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి పలు పార్టీల నాయకులు నివాళులర్పించారు. సాయిలు మృతి విషయం

సాయిలుగౌడ్ (ఫైల్)

తెలుసుకున్న ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి గణపురం చేరుకొని నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్‌గౌడ్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్‌గౌడ్, టౌన్ అధ్యక్షుడు గుర్రం తిరుపతిగౌడ్, సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, నాయకులు రత్నం, గంజి జన్నయ్య, ఎండీ చాంద్ పాషా పాల్గొన్నారు.

జనజీవన స్రవంతిలోకి రావాలి

- మావోయిస్టులకు ములుగు ఎస్పీ శబరీష్ పిలుపు

ములుగు, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ) : కాలం చెల్లిన సిద్ధాంతాల కోసం మావోయిస్టులు తమ విలువైన ప్రాణాలను కోల్పోకుండా వనం వీడి జన జీవన స్రవంతిలోకి రావాలని ములుగు ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కొంత మంది అగ్రనాయకులు ఇన్‌ఫార్మర్ నెపంతో అమాయకపు ఆదివాసీలను హత్య చేస్తూ, మందుపాతర్లను పేల్చుతూ విద్రోహ చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల పేరు మీదున్న నగదు రివార్డులను అందించడంతో పాటు పునరావాసం కల్పిస్తామని ఎస్పీ వెల్లడించారు. మావోయిస్టులు ఎలాంటి భయాందోళనకు గురి కాకుండా ధైర్యంగా లొగిపోయినట్లయితే వారి సంరక్షణ, సంక్షేమంపై పోలీస్ శాఖ బాధ్యత తీసుకుంటుందన్నారు. మావోయిస్టులు లొంగిపోయేందుకు 8712670100 (ఎస్పీ-ములుగు), 8712670101 (ఓఎస్డీ-ములుగు), 8712670104 (ఏఎస్పీ-ఏటూరునాగారం), 8712670103 (డీఎస్పీ-ములుగు) నంబర్లలో సంప్రదించాలని ఎస్పీ సూచించారు.

ప్రశాంత ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

టేకుమట్ల, ఏప్రిల్ 17 : పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని చిట్యాల సీఐ మల్లేశ్‌యాదవ్ అన్నారు. మండలంలోని గర్మిళపల్లి, రామకృష్ణాపూర్(టీ) గ్రామాల్లో పోలీస్ సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ జవాన్లతో కలిసి బుధవారం సాయంత్రం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రసాద్, ఏఎస్సై ఇంతియాజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

ములుగు రూరల్, ఏప్రిల్ 17 : అగ్నిమాపక శాఖ వారోత్సవాల సందర్భంగా మండలంలోని మల్లంపల్లిలో బుధవారం ప్రజలకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరరించంతో పాటు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి ఎండీ అ బ్దుల్ రహీమ్, సిబ్బంది నగేశ్, మధుసూదన్, భార్గవ్, మహేందర్ పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

గణపురం, ఏప్రిల్ 17 : ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని ధర్మారావుపేటలో మంగళవారం రాత్రి జరిగింది. తోటి కార్మికుల కథనం మేరకు గ్రామానికి చెందిన బొడిగె కొమురయ్య వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా కాలుజారి కిందపడ్డాడు. దీంతో తీవ్ర గాయాలైన ఆయనను కుటుంబ సభ్యులు వరంగల్‌లోని ఎంజీఎంకు తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

వెంకటాపురం (నూగూరు), ఏప్రిల్ 17 : ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏటూరునాగారం ఏఎస్పీ గీతే మహేష్ బాబా సాహెబ్, స్థానిక సీఐ బండారి కుమార్ సూచించారు. బుధవారం మండలంలోని ఆలుబాకలో పోలీసులు, సీఆర్పీఎఫ్ బలగాల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి భయాందోళనలు, ప్రలోభాలకు లోనవ్వకుండా ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు రేఖ అశోక్, కొప్పుల తిరుపతిరావు, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టు నేత కుటుంబానికి చేయూత

గోవిందరావుపేట, ఏప్రిల్ 17 : మండలంలోని మొద్దులగూడేనికి చెందిన మావోయిస్టు రాష్ట్ర నాయకుడు కొ య్యడ సాంబయ్య అలియా స్ ఆజాద్ అలియాస్ గోపన్న కుటుంబానికి బుధవారం ప స్రా సీఐ శంకర్, ఎస్సై కమలాకర్ నిత్యావసర సరుకులు అందజేశారు. సీఐ మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు పంపిణీ చేసినట్లు తెలిపారు.

రూ.70 వేల విలువైన మద్యం పట్టివేత

మంగపేట ఏప్రిల్17 : మండలంలోని మల్లూరు శివారులో రూ.70వేల విలువైన మద్యం బాటిళ్లను పట్టుకున్నట్లు ఏటూరునాగారం ఎక్సైజ్ సీఐ రామకృష్ణ బుధవారం తెలిపారు. రమణక్కపేటకు చెందిన రంజిత్, చంటి భద్రాద్రి జిల్లా మణుగూరు నుంచి మండలంలో అమ్మేందుకు తీసుకొస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకొని వారిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. చట్టవిరుద్ధంగా మద్యం తరలింపు, గుడుంబా తయారు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో ఎక్సైజ్ సిబ్బంది నవీన్, నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 17 : భూపాలపల్లి పట్టణంలోని బీసీ కాలనీ కి చెందిన మామిడాల చిన్నమ్మ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం.. చిన్నమ్మ సింగరేణిలో పనిచేస్తూ బీసీ కాలనీలో ఇల్లు కట్టుకొని జీవిస్తున్నది. ఆమెకు పిల్లలు లేకపోవడంతో అక్క బిడ్డను దత్తత తీసుకొని ఆమెకు పెళ్లి చేసింది. ఇటీవ ల ఉద్యోగ విరమణ చేసి ఒంటరిగా ఉంటున్నది. రోజులాగే మంగళవారం రాత్రి ఇంటి పక్కన ఉన్న ఆటోడ్రైవర్ నరేశ్ ఇంట్లో పడుకుంది. బుధవారం ఉదయం 8 గంటలైనా లేవకపోవడంతో చూ సేసరికి మృతిచెంది ఉంది. బంధువులకు సమాచారం ఇవ్వడంతో మృతురాలి మనుమడు వచ్చి చూసి 100కు డయల్ చేయగా ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ఆటో డ్రైవర్ నరేశ్, ఆయన భార్య, కొడుకు, మృతురాలి అక్క కొ డుకును విచారణ నిమిత్తం పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు.

కాశీంపల్లిలో రైతులకు వేసిన రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

హరిబాబు అరెస్టు అక్రమం

- మేము అడిగినందుకే రోడ్డు వేశారు
- కాశీంపల్లి రైతులు బొంతల సమ్మయ్య, పూసల రవీంద్రాచారి

కృష్ణకాలనీ, ఏప్రిల్ 17 : మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, ఆయన తమ్ముడు దశరథంను అన్యాయంగా అరెస్ట్ చేశారని కాశీంపల్లికి చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. హరిబాబు అరెస్టును నిరసిస్తూ బుధవారం పొలాలకు వెళ్లేందుకు వేసిన రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు బొంతల సమ్మయ్య, పూసల రవీంద్రాచారి, బొంతల మమత, బడితల గౌరమ్మ మాట్లాడారు. తమ వ్యవసాయ భూములకు వెళ్లాలంటే రోడ్డు లేక బురుదలో నడుస్తూ వెళ్లేదని తెలిపారు. తమ పొలాలకు వెళ్లేందుకు రోడ్డు కావాలని నాటి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని కోరగా రోడ్డు వేయించారని చెప్పారు. తమ విజ్ఞప్తి మేరకే రోడ్డు వేశారని, హరిబాబుకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఆయనపై పెట్టిన అక్రమ కేసులను వెనక్కి తీసుకొని విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆందోళనలో చెరుకు తోట వనమ్మ, చిటికేనవేని విజయ, కర్నె వెంకటేశ్వర్లు, బొంతల సమ్మయ్య, బండ గట్టయ్య, 50 మంది రైతులు పాల్గొన్నారు. కాగా, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి బుధవారం హరిబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. తాము అండగా ఉంటామని మనోధైర్యం కల్పించారు.

చర్చికి మున్సిపల్ వైస్ చైర్మన్ విరాళం

ఉడుముల బాలతో మున్సిపల్ వైస్ చైర్మన్ హరీశ్‌రెడ్డి

కృష్ణకాలనీ, ఏప్రిల్ 17 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌లోని సెయింట్ ఆంటోని చర్చి అభివృద్ధికి భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి బుధవారం రూ. 40 వేలు విరాళంగా అందజేశారు. బుధవారం ఆయన క్రైస్తవ గురువు బిషప్ ఉడుముల బాలతో కలిసి చర్చిని ప్రారంభించారు. అనంతరం హరీశ్‌రెడ్డి రాజకీయ రంగంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని, మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఉడుముల బాల ఆశీర్వదించి, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ ముంజంపెల్లి మురళీధర్, బీఆర్ఎస్ 27వ వార్డు అధ్యక్షుడు కవ్వంపెల్లి శేఖ ర్, నాయకులు ప్రేమ్‌కుమార్, థామస్, కం చు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో అప్రమత్తమైన పోలీసులు

- ముమ్మరంగా వాహనాల తనిఖీ

వాజేడు, ఏప్రిల్ 17 : పొరుగు రాష్ట్రం ఛత్తీస్‌గఢ్ అడవుల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టులు మృతిచెందిన నేపథ్యంలో ఏజెన్సీలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎన్‌కౌంటర్లో తప్పించుకున్న మావోయిస్టులు జిల్లాలోకి ప్రవేశిస్తారన్న సమాచారంతో మండలంలోని జగన్నాథపురం శివారు కొంగాల క్రాస్‌రోడ్డు వద్ద జాతీయ రహదారిపై బుధవారం వాజేడు ఎస్సై చావాళ్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిపోయే వాహనాలను ఆపి క్షుణ్ణంగా సోదాలు చేశారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నించి అనుమతి పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు